తా॥ దాసానిపూలు శీతలముగను గ్రాహకముగను మధురముగను మనోహరముగనుండుటయేగాక పుష్టి గర్భవృద్ధి కేశములకుహితము వాంతి క్రిమి వీటిని కలుగంజేయు. మరియు దాహము ప్రమేహము అర్శరోగము ధాతురోగము ప్రదరము యింద్రలుప్తము (అనగా కుష్ఠువు) వీటిని నశింపంజేయు. వీటిపూలు లఘువుగను యిమడతగ్గదిగను చేదుగనుండుటయేగాక కేశవృద్ధిని సగా గలుగంజేయు.

## తెల్లజీలకఱ్ఱ గుణము.

శ్లో॥ శుభ్రజీరంకటుగ్రాహి పాచకందీపనంలఘు ।
కించిదుష్ణంచమధురం చక్షుష్యంరుచికృన్మతం ॥
గర్భాశయశుద్ధికరం రుక్షుంబల్యంసుగంధికం ।
తిక్తంవమింక్షయాధ్మాన వాతంకుష్ఠంవిషంజ్వరం ॥
అరోచకంరక్తదోష మతీసారంక్రిమీంస్తథా ।
పిత్తంచగుల్మరోగంచ నాశయేదితికీర్తితం ॥

తా॥ తెల్లజీలకఱ్ఱ కారముగను చేదుగను సుగంధిత్వముగను రూక్షముగను యిమడతగ్గదిగను పాచకముగను దీపనముగను లఘువుగను కించిదుష్ణముగను మధురముగ నుండుటయేగాక నేత్రములకుహితము రుచి గర్భాశయశుద్ధి బలము వీటిని గలుగంజేయు. మరియు వాంతి క్షయ ఆధ్మానవాయువు కుష్ఠువు విషము జ్వరము అరుచి రక్తదోషము అతిసారము క్రిమి పిత్తము గుల్మరోగము వీటిని నశింపంజేయు.

## పసుపువర్ణముగలజీలకఱ్ఱ గుణము.

శ్లో॥ పీతజాజీదీపనీచ కట్వీచోష్ణాతిసారహా ।
ఆధ్మానవాతంగుల్మంచ గ్రహణీంచక్రిమీన్‌జయేత్ ॥

తా॥ పసుపువర్ణముగల జీలకఱ్ఱ దీపనముగను కారముగను ఉష్ణముగనుండుటయేగాక అతిసారము ఆధ్మానవాతము గుల్మము సంగ్రహణి క్రిమి వీటిని నశింపంజేయు.

## నల్లజీలకఱ్ఱ గుణము.

శ్లో॥ కృష్ణజీరంచచక్షుష్యం రుష్యంచోష్ణంసుగంధికం ।
గ్రాహకంకటుకంరుక్షుం దీపకంజీర్ణజ్వరాన్‌నుత్ ॥
కఫంశోథంశిరోరోగం కుష్ఠంచైవవినాశయేత్ ॥

తా॥ నల్లజీలకర్ర కారముగను చలిదిగను వుష్ణముగను సుగంధముగను గ్రాహకముగను దీపనముగ నుండుటయేగాక నేత్రములకు హితము రుచి వీటిని గలుగంజేయు. మరియు జీర్ణజ్వరము కఫము వాపు శిరోరోగము కుష్ఠువు వీటిని నశింపజేయు.

### సన్నయేలకల గుణము.

శ్లో॥ ఉక్తోపకుంచికాతిక్తా కట్వీచోష్ణాచదీపనీ।
వృష్యాచాజీర్ణశమనీ గర్భాశయవిశోధనీ॥
ఆధ్మానవాతగుల్మంచ రక్తపిత్తక్రిమీంస్తథా।
కఫపిత్తంచామదోషం వాతంశూలంచనాశయేత్॥

తా॥ సన్నయేలకలు చేదుగను కారముగను వుష్ణముగను వృష్యముగనుండుట యేగాక అగ్నిదీప్తి గర్భాశయశుద్ధి వీటిని గలుగంజేయు. మరియు ఆధ్మానవాయువు గుల్మము రక్తపిత్తము క్రిమి పిత్తము ఆమదోషము వాయువు శూల వీటిని నశింపజేయు.

### అడవిజీలకర్ర గుణము.

శ్లో॥ ఆరణ్యజీరకంచోష్ణం తువరంకటుకంమతం।
స్తంభవాతంకఫంచైవ వ్రణంచైవవినాశయేత్॥

తా॥ అడవిజీలకర్ర వుష్ణముగను వగరుగను కారముగనుండుటయేగాక స్తంభవాయువు కఫము వ్రణము వీటిని నశింపజేయు.

### జీలకర్రసామాన్య గుణము.

శ్లో॥ సామాన్యంజీరకంరుచ్యం పాకేకట్వాగ్నిదీపకం।
జీర్ణజ్వరవ్రణాధ్మాన క్రిమీంశ్చైవవినాశయేత్॥

తా॥ సామాన్యజీలకర్ర పాకకాలమందు కారముగ నుండుటయేగాక రుచి అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు జీర్ణజ్వరము వ్రణము ఆధ్మానవాయువు క్రిమి వీటిని నశింపజేయు.

### జీవన్తి గుణము.

శ్లో॥ జీవన్తీశీతలామాధ్వీ స్నిగ్ధాస్వాద్వీరసాయనీ।
చక్షుష్యాగ్రాహకాబల్యా లఘ్వీధాతువివర్ధినీ॥
వృష్యాకఫకరీసూత బంధినీరక్తపిత్తహా।

వాతంక్షయంజ్వరందాహం నేత్రరోగంత్రిదోషకం ।
రక్తదోషంభూతబాధాం పిత్తంచైవవినాశయేత్ ।
ఫలంచాస్యాధాతువృద్ధి కారకంమధురంగురు ॥

తా॥ జీవంతి శీతలముగను మధురముగను స్నిగ్ధముగను స్వాదుగను రసాయనముగను గ్రాహకముగను లఘువుగను వృష్యముగనుండుటయేగాక నేత్రములకు హితము బలము ధాతువృద్ధి కఫము పారదబంధకము వీటిని గలుగంజేయు. మరియు రక్తపిత్తము వాయువు క్షయ జ్వరము దాహము నేత్రరోగము త్రిదోషము రక్తదోషము భూతబాధ పిత్తము వీటిని నశింపంజేయు. దీని ఫలము ధాతువర్ధకముగను మధురముగను జడముగనుండు.

జీవంత్యాదిగణ గుణము.

శ్లో॥ జీవికామధుయష్టీచ మాషపర్ణీచజీవకః ।
ముద్గపర్ణీమహామేదా మేదాకాకోలికాతథా ।
క్షీరకాకోలిఋషభో జీవంత్యాదిగణస్స్మృతః ।
అయంగురుఃపుష్టికరః కఫకృచ్ఛుక్రలస్స్మృతః ।
వృష్యశ్శీతస్తన్యగర్భ ప్రదశ్శోషతృషాహరః ।
రక్తపిత్తంమూత్రదోషం జ్వరందాహంవిషంతథా ।
వాతపిత్తంనాశయతి జీవనీయగణస్త్వయం ॥

తా॥ జీవిక అతిమధురము అడవివుద్దులు జీవకము అడవిపెసలు మహామేద కాకోలి క్షీరకాకోలి ఋషభకము వీటిని జీవంత్యాదిగణమని వచించెదరు. ఇది జడముగను వృష్యముగను శీతలముగ నుండుటయేగాక పుష్టి కఫము శుక్రము స్తన్యము గర్భము వీటిని గలుగంజేయు. మరియు తాపము దప్పి రక్తపిత్తము మూత్రదోషము జ్వరము శోష విషము వాయువు పిత్తము వీటిని నశింపంజేయు.

జీవకాదిగణ గుణము.

శ్లో॥ జీవకర్షభకౌమేదా క్షీరకాకోలికాతథా ।
మహామేదాచకాకోలీ పర్ణీద్వయమధాపిచ ॥
ముసలీద్వయముక్తంచ జీవకాదిగణస్త్వయం ।
గుణాస్తస్యతుసంప్రోక్తా జీవనీయోన తేసమాః ॥

తా॥ జీవకము రుషభకము మేద క్షీరకాకోళి మహామేద కాకోళి అడవి పెసలు అడవివుద్దులు శతావరి నేలతాటిగడ్డ యివి జీవకాదిగణమనబడు. దీని గుణము జీవంత్యాది గణమువంటిదై యుండు.

జీవంతక గుణము.

శ్లో॥ జీవంతకోరసేపాకే మధురశ్చశుభప్రదః ।
సరదోషహారోవృష్యో మునిభిఃపరికీర్తితః ॥

తా॥ జీవంతకము రసకాలమందును పాకకాలమందును మధురముగనుండుట యేగాక శుభప్రదముగను సర్వదోషహరముగనుండు.

జీవకపంచమూల గుణము.

శ్లో॥ జీవకర్షభకావీరా జీవంతీచాభిరుర్స్మృతా ।
జీవనంపంచమూలైత స్నేత్ర్యంవాతకఫాపహం ॥
వాతపిత్తప్రశమనం మునిభిఃపరికీర్తితం ॥

తా॥ జీవకము రుషభము వీర జీవంతి అభీరు యివి జీవకపంచమూలమనంబడు. ఇది నేత్రములకు హితముగనుండుటయేగాక వాయువు కఫము వాతపిత్తము వీటిని నశింపజేయు.

నేర్వాళ గుణము.

శ్లో॥ జేపాలశ్చసరస్తిక్తః కటుశ్చాగ్నిప్రదీపనః ।
వాంతికృత్కటుకశ్చైవా త్యుష్ణఃపిత్తకరస్స్మృతః ।
భేదీకఫామజంతూనా ముదరాణాంవినాశకః ॥

తా॥ నేర్వాళము సారకముగను చేదుగను తీక్ష్ణముగను కారముగను అత్యుష్ణముగను భేదకముగ నుండుటమేగాక అగ్నిదీప్తి వాంతి పిత్తము వీటిని గలుగంజేయు. మరియు కఫోదరము ఆమము జంతువులు వీటిని నశింపంజేయు.

అతిమధుర గుణము.

శ్లో॥ మధుయష్టీతుమధురా కించిత్తిక్తాచశీతలా ।
చక్షుష్యారుచికృచ్ఛోష పిత్తతృట్ప్రవణనాశినీ ॥
అన్యేగుణాస్తువిజ్ఞేయా మధువల్లీసమాబుధైః ॥

తా॥ అతిమధురము మధురముగను యించుకచేదుగను శీతలముగనుండుటయే గాక చతుష్యము రుచి వీటిని గలుగంజేయు. మరియు శోష పిత్తము దప్పి వ్రణము వీటిని నశింపంజేయు.

వెలిగార గుణము.

శ్లో॥ టంకణోభేదకోరూక్షః కటుశ్శ్లేష్మాగ్నిదీపనః।
పిత్తలోష్ణోవాతకర స్తిక్త స్తీక్ష్ణఃపటుస్స్మృతః।
ధాతుద్రావీజ్వరంవాతం కఫంజంగమజాంవిషం।
స్థావరంచవిషంవాంతిం వాతర క్తంచనాశయేత్॥
కాసంశ్వాసంనాశయతీ త్యేవమాహుర్మనీషిణః॥

తా॥ వెలిగారము భేదకముగను రూక్షముగను తీక్ష్ణముగను వుష్ణగను చేదుగను కారముగను వుష్ణముగనుండుటయేగాక పిత్తము అగ్నిదీప్తి వుష్ణవాయువు ధాతువు వీటిని గలుగంజేయు. మరియు జ్వరము వాయువు కఫము జంగమవిషము స్థావరవిషము వాంతి వాతరక్తము దగ్గు వుబ్బసము వీటిని నశింపంజేయు.

సూరత్తు వెలిగార గుణము.

శ్లో॥ సుశ్వేతఃటంకణస్స్నిగ్ధః కటురూక్షఃకఫాపహః।
ఆమంశ్వాసంచవాతంచ విషంకాసంచనాశయేత్॥
బద్ధవిట్కంనాశయతీ త్యేవమాహుర్బుధాఃపురా॥

తా॥ సూరత్తు వెలిగారము కారముగను స్నిగ్ధముగను వుష్ణముగనుండుటయేగాక ఆమము కఫము శ్వాస వాయువు విషము దగ్గు మలబద్ధత్వము వీటిని పోగొట్టు.

తగరిశ గుణము.

శ్లో॥ ప్రపున్నాటస్స్వాదురుక్షో లఘు స్తిక్తఃకటుస్స్మృతః।
హృద్యశ్శీతఃపటుశ్చైవ వాతపిత్తకఫాపహః॥
దద్రుకుష్ఠకృమిశ్వాస శిరోరుగ్వ్రణనాశనః।
మేదోరోగంచపామాంచ త్రిదోషంచారుచింజ్వరం॥
మలమూత్ర స్తంభనంచ మేహంకాసంచనాశయేత్।
ప్రపున్నాటస్యబీజంతు గ్రాహిచోష్ణంకటుస్మృతం।
కఫకుష్ఠశ్వాసకాస దద్రుకండూవిషాపహం।
శోథంగుల్మంవాతర క్తం నాశయేదితికీర్తితం।

చక్రమర్ధకపర్ణానాం శాకాలఘ్వీచపిత్తలా ।
అమ్లోష్ణాకఫవాతఘ్నీ దద్రుకుష్ఠాపహామతా ।
పామాంకండూంచకాసంచ శ్వాసంచైవవినాశయేత్ ॥

తా॥ తగరిశ తీపుగను చలిదిగను లఘువుగను చేదుగను కారముగను మనోహరముగను శీతలముగను వుష్ణగనుండుటయేగాక వాయువు పిత్తము కఫము దద్దుర్లు కుష్ఠువు క్రిమి వుబ్బసము మస్తకశూల వ్రణము మేహరోగము దురద త్రిదోషము అరుచి జ్వరము మలబంధము మూత్రబంధము మేహము దగ్గు వీటిని నశింపంజేయు. దీనివిత్తులు గ్రాహకముగను వుష్ణముగను కారముగనుండుటయేగాక కఫము కుష్ఠువు వుబ్బసము దగ్గు దద్దుర్లు నవ విషము వాపు గుల్మము వాతరక్తము వీటిని నశింపంజేయు. దీనికూర లఘువుగను పులుపుగను వుష్ణముగనుండుటయేగాక పిత్తకరముగనుండు. మరియు కఫము వాయువు దద్దుర్లు కుష్ఠువు దురద దగ్గు వుబ్బసము వీటిని నశింపంజేయు.

దుందిలపుచెట్టు గుణము.

శ్లో॥ స్యోనాకస్తువరస్తిక్తః కటుశ్చాగ్నిప్రదీపనః ।
గ్రాహకశ్శీతలోవృష్యో బలదోవాతపిత్తహా ॥
సన్నిపాతజ్వరకఫ త్రిదోషారుచినాశనః ।
ఆమవాతకృమివమీ కాసాతీసారనాశనః ।
తృష్ణాకుష్ఠంనాశయతీ త్యేవమాహుర్మనీషిణః ।
పుటపాకవిధానేన రసోనిమ్యాకస్యభక్షితః ।
చిరంతనమతీసారం నాశయేదితికీర్తితః ।
కోమలంతుఫలంచాస్య తువరంమధురంలఘు ।
హృద్యంరుచ్యంపాచకంచ కంఠ్యంచాగ్నిప్రదీపకం ।
ఉష్ణంచకటుకంక్షారం గుల్మవాతకఫార్శనుత్ ।
అరుచించకృమీంశ్చైవ నాశయేదితికీర్తితం ।
దీర్ఘవృంతఫలంచామం గురువాతప్రకోపనం ॥

తా॥ మహిసాక్షిచెట్టు (దుందిలపుచెట్టు) వగరుగను చేదుగను కారముగను గ్రాహకముగను శీతలముగను వృష్యముగనుండుటయేగాక అగ్నిదీప్తి బలము వీటిని గలుగంజేయు. మరియు వాతము పిత్తము సన్నిపాతజ్వరము కఫము త్రిదోషము

అరుచి ఆమవాతము క్రిమి వాంతి దగ్గు అతిసారము వాపు కుష్ఠువు వీటిని నశింపం జేయు. మరియు దీనిని పుటపాకము రసముతీసి భక్షించిన బహుదినములుగనుండెడి అతిసారము మానును. దీనిపిందెలు వగరుగను మధురముగను లఘువుగను పాచకముగను ఉష్ణముగను క్షారముగను వుప్పగనుండుటయేగాక రుచి కంఠమునకుహితము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు గుల్మము కఫము వాయువు అర్శ అరుచి క్రిమి వీటిని నశింపంజేయు. దీని పాతఫలము జడముగనుండుటయేగాక వాతప్రకోపమును సగా గలుగంజేయు.

## నల్లతుమికిచెట్టు గుణము.

శ్లో॥ తిందుకస్తువరస్తిక్తస్స్నిగ్ధశ్శోష్ణోమధుస్స్మృతః ।
వాయుంవ్రణంహరత్యస్య ఫలంచామంకషాయకం ॥
లేఖనంగ్రాహకంశీతం స్వాదురుక్షంలఘుస్స్మృతం ।
మలస్తంభారుచికరం వాతకృత్తిక్తకంమతం ॥
తత్పక్వంచగురుస్వాదు మధుస్నిగ్ధంచదుర్ధరం ।
కఫకృత్ మేహపిత్తఘ్నం రక్తరుగ్వాతనాశకం ।
తిందుకాష్ఠశ్యసారస్తు పిత్తరోగహరోమతః ॥

తా॥ నల్లతుమికిచెట్టు వగరుగను చేదుగను మనోహరముగను వుష్ణముగను తీపుగనుండుటయేగాక వాయువు వ్రణము వీటిని నశింపంజేయు. దీని పచ్చికాయ లేఖనముగను యిముడతీగ్గదిగను శీతముగను స్వాదుగను చలిదిగను లఘువుగనుండుటయేగాక మలస్తంభము అరుచి వాతము చేదు వీటిని గలుగంజేయు. మరియు దీనిపండు జడముగను స్వాదుగను మధురముగను మనోహరముగను దుర్జరముగనుండుటయేగాక కఫము మేహము పిత్తము రక్తరోగము వాయువు వీట్లను నశింపంజేయు. మరియు దీనినార పిత్తరోగమునుపోగొట్టును.

## టంకారీచెట్టు గుణము.

శ్లో॥ టంకారీనామకోవృక్షో లఘుశ్చాగ్నిప్రదీపనః ।
తిక్తోవాతంకఫంశోథం విసర్పంచోదరంహరేత్ ॥

తా॥ టంకారీచెట్టు లఘువుగను చేదుగనుండుటయేగాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయు. మరియు కఫము వాపు విసర్పము వుదరరోగము వీటిని నశింపంజేయు.

## నేలతాటి గుణము.

శ్లో॥ వారాహకందఃకటుక స్తిక్తోబల్యశ్చపిత్తలః ।
రసాయేనశ్శుక్రలశ్చ వృష్యశ్చాగ్నిప్రదీపకః ॥
మధురోష్ణోవర్ణకర స్స్వర్యశ్చాయువివర్ధనః ।
కుష్ఠంమేహంత్రిదోషంచ కఫంవాతంక్రిమీం స్తథా ।
మూత్రకృఛ్రహరఃప్రోక్తోవైద్యైర్విద్యావిశారదైః ॥

తా॥ నేలతాటి కారముగను చేదుగను పిత్తలముగను రసాయనముగను శుక్రలముగను వృష్యముగను మధురముగను వుష్ణముగనుండుటయేగాక బలము అగ్ని దీప్తి వర్ణము స్వర్యము ఆయుర్వృద్ధి వీటిని గలుగంజేయు. మరియు కుష్ఠువు మేహము త్రిదోషము కఫము వాతము క్రిమి మూత్రకృఛ్రము వీటిని నశింపంజేయు.

## పెద్దవాకుడు లేక నేలములక గుణము.

శ్లో॥ బృహతీకటుకాచోష్ణా తిక్తాహృద్యాచపాచకా ।
గ్రాహిణ్యగ్నర్దీప్తికరీ కఫవాతజ్వరాపహా ॥
కుష్ఠంచారోచకంఛర్దిం శ్వాసంకాసంక్రిమిం స్తథా ।
ముఖవైరస్యహృల్లాస కండూశూలామదోషహా ॥
హృద్రోగంచాగ్నిమాంద్యంచ నాశయేదితికీర్తితా ॥

తా॥ వాకుడు కారముగను వుష్ణముగను చేదుగను మనోహరముగను పాచకముగను యిమడతగ్గదిగ నుండుటయేగాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయు. మరియు కఫము వాయువు జ్వరము కుష్ఠువు అరోచకము వాంతి వుబ్బసము దగ్గు క్రిమి ముఖవైరస్యము హృల్లాసము దురద శూల ఆమదోషము హృద్రోగము అగ్నిమాంద్యము వీటిని నశింపజేయు.

## చిన్నవాకుడు గుణము.

శ్లో॥ లఘ్వీబృహతికావాత శ్వాసశూలకఫాపహా ।
అగ్నిమాంద్యంజ్వరంఛర్దిం హృద్రోగామంచనాశయేత్ ॥

తా॥ చిన్నవాకుడు వాయువు వుబ్బసము శూల కఫము అగ్నిమాంద్యము జ్వరము ఛర్ది హృద్రోగము ఆమము వీటిని నశింపజేయు.

## తెల్లములక గుణము.

శ్లో॥ శ్వేతాబృహతికారుచ్యా కఫవాతవినాశినీ ।
అంజనానేత్రరోగఘ్నీ గుణాస్త్వన్యేతుపూర్వవత్ ॥

తా॥ తెల్లములక రుచ్యముగనుండుటయేగాక కఫము వాయువు అంజనాదులచే నేత్రరోగము వీటిని నశింపంజేయు. ఇతరగుణములు చిన్నవాకుడు వంటివై యుండు.

## వాకుడులో భేదము.

శ్లో॥ మోతిరింగణికాతిక్తా కట్వీచోష్ణాచపిత్తలా ।
రూక్షారుచ్యాభేదకాచ పాచిన్యాగ్నిప్రదీపనీ ॥
కఫవాతహరీప్రోక్తా పూర్వవైద్యైర్మనీషిభిః ॥

తా॥ వాకుడులో భేదము చేదుగను కారముగను వుష్ణముగను భేదకముగను పాచకముగను చలిదిగనుండుటయేగాక పిత్తము రుచి అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు కఫవాతనాశకమైయుండు.

## గ్రంథితగరపుచెట్టు గుణము.

శ్లో॥ తగరంశీతలంపథ్యం తిక్తంమధులఘుస్మృతం ।
స్నిగ్ధంపాకేచకటుకం తువరంవిషనాశకం ॥
నేత్రమస్తకరోగంచ రక్తదోషంత్రిదోషకం ।
భూతోన్మాదమపస్మారం భూతబాధాంచనాశయేత్ ॥

తా॥ గ్రంథితగరపుచెట్టు శీతలముగను చేదుగను మధురముగను లఘువుగను మనోహరముగను పాకకాలమందు కారముగను వగరుగనుండుటయేగాక పథ్యకారిగనుండు. మరియు విషము నేత్రరోగమును మస్తకరోగము రక్తదోషము భూతోన్మాదను అపస్మారము భూతబాధ వీటిని గలుగంజేయు.

## లవంగపత్రిచెట్టు గుణము.

శ్లో॥ తమాలపత్రస్తీక్ష్ణోష్ణో ముఖశుద్ధికరోమతః ।
లఘుఃపిత్తకరఃకించి న్మధురస్తిక్తకస్స్మృతః ॥
శీర్షశుద్ధికరోవాత కఫకణ్డూవిషాపహః ।
హృద్రోగంపీనసంచార్శం త్రిదోషంచైవనాశయేత్ ॥

టయేగాక వర్ణము అగ్నిదీప్తి వీటిని గలుగఁజేయు. మరియు యకృత్ కుష్ఠువు ధాతుక్షయము వాయువు క్రిమి వీటిని నశింపజేయు.

## ఎఱ్ఱనేలతంగేడు గుణము.

శ్లో॥ రక్తాహ్వలీతుతువరా శీతాహ్లాతిక్తకాసరా ।
భేదినీగుల్మశోథాతి సారపిత్తవిషాపహా ॥
త్రిదోషకుష్ఠజ్వరహా శ్వాసానాహక్రిమీహరా ।
రక్తరోగంతృషాందాహ ముదరంచవినాశయేత్ ॥
పుష్పంచాస్యాఃకాంతికరం మేహనాశకరంమతం ।
బాలమస్యాఃఫలంరుచ్యం దుర్జంతువరంమతం ॥
వాంతిక్రిమితృషామేహ నేత్రరుజ్నాశనంమతం ।
ఫలబీజంతురక్తాతి సారఘ్నంచవిషాపహం ।
మధుమేహహరంప్రోక్తం మూలముష్ణంమధుస్మృతం ।
శుక్రక్షయంరక్తపిత్తం శ్వాసంమేహంచనాశయేత్ ॥

తా॥ ఎఱ్ఱనేలతంగేడు (దీనిఆకు పుష్పము యెఱ్ఱనైయుండు) వగరుగను శీతలముగను పులుపుగను చేదుగను సారకముగను భేదకముగనుండుటయేగాక గుల్మము వాపు అతిసారము పిత్తము విషము త్రిదోషము కుష్ఠువు జ్వరము శ్వాస ఆనాహము క్రిమి రక్తరోగము దప్పి దాహము వుదరము వీటి, నశింపజేయు. దీని పుష్పములు కాంతికరముగ నుండుటయేగాక మేహనాశకమైయుండు. దీనిపిందెలు దుర్జరముగను వగరుగనుండుటయేగాక వాంతి క్రిమి మేహము దప్పి నేత్రరోగము వీటిని నశింపజేయు. దీని విత్తులు రక్తాతిసారము విషము మధుమేహము వీటిని నశింపజేయు. దీనివేరు వుష్ణముగను మధురముగనుండుటయేగాక శుక్రక్షయము రక్తపిత్తము శ్వాస మేహము వీటిని నశింపజేయు.

## తవక్షీరి గుణము.

శ్లో॥ తవక్షీరంతుమధురం శుభ్రంశీతంసుగంధికం ।
బల్యంవృష్యంపౌష్టికంచ ధాతువృద్ధికరంలఘు ।
సుస్నిగ్ధంక్షయపిత్తాస్ర తృష్ణాదాహరుచీహరం ।
కాసశ్వాసజ్వరతృషా కామలాపాండుకుష్ఠహం ।

మూత్రాశ్మరీమూత్రకృఛ్రమేహవ్రణకఫాపహం ।
రక్తదోషహరంచాన్య జాతింస్వల్పగుణంమతం ॥

తా॥ తవక్షీరి మధురముగను రుచ్రముగను శీతలముగను లఘువుగను స్నిగ్ధముగను సుగంధముగనుండుటయేగాక బలము వృష్యము పౌష్టికము ధాతువృద్ధి వీటిని గలుగంజేయు. మరియు పిత్తరక్తము పిత్తదాహము అరుచి దగ్గు శ్వాస జ్వరము దప్పి కామల పాండు కుష్ఠువు మూత్రాశ్మరి మూత్రకృఛ్రము మేహము వ్రణము రక్తదోషము వీటిని నశింపంజేయు.

తమాలవృక్ష గుణము.

శ్లో॥ కాలస్కంధశ్చమధురో బల్యోవృష్యోగురుస్స్మృతః ।
ధాతువృద్ధికరశ్శీతః శ్రమదాహకఫాపహః ॥
పిత్తశోథంచవిస్ఫోటం పిత్తంచైవవినాశయేత్ ॥

తా॥ తమాలవృక్షము మధురముగను శీతలముగను వృష్యముగను గురుత్వముగ నుండుటయేగాక బలము పుష్టి ధాతువృద్ధి వీటిని గలుగంజేయు. మరియు శ్రమ తాపము కఫము పిత్తము వాపు విస్ఫోటము వీటిని నశింపంజేయు.

తక్రవర్గము.

శ్లో॥ తక్రంహ్యుదశ్విన్మథితం దండాహతంచతుర్ధకం। కాలేశయం కరకృతం శ్వేతమంథంచసప్తమం ॥ ఘోలంమలినసజ్ఞంచ ఖాండవంచాభిధాదశ । తక్రంసాధారణంస్వాదు గ్రాహ్యమ్లంతువరంలఘు ॥ అగ్నిదీప్తికరంచోష్ణం పాకేచమధురం మతం। కటురుక్షమవృష్యంచ బలదంతృప్తికారకం॥ హృద్యం వికాసిరుచ్యంచ శరీరకృశతాకరం । కామలామేహమేదార్శపాండుసంగ్రహణీహరం ॥ మలమూత్రస్తంభకర మతీసారారుచీహరం । భగందరోదరప్లీహ గుల్మశోథకఫాపహం । కోష్ఠకుష్ఠక్రిమిస్వేద ఘృతాజీర్ణహరంపరం । వాతత్రిదోషవిషమజ్వరశూలహరంపరం ॥ తక్రంమధురపాకిత్వాన్నచపిత్తప్రకోపనం । రుక్షోష్ణతువరత్వాచ్చ కఫనాశకరంమత । ఆమ్లత్వాన్మధురత్వాచ్చ వాతనాశకరంమతం । మధురంతక్రముక్తంతు కఫకృద్వాతపిత్తనుత్ ॥ తదమ్లంరక్తపిత్తస్య క్రిమీణాం

క్షోపకారకం। సైంధవేనయుతంచామ్లం తక్రవాతహరంమతం॥ మధురంశర్కరాయుక్తం పిత్తశాంతికరంపరం । సైంధవత్ర్యూషణయుతం రుక్షంకఫవినాశకం॥ పిప్పలీసైంధవయుతం తక్రంవాతోదరేహితం । శర్కరామరిచైర్యుక్తం తత్తుపిత్తోదరేహితం ॥ వ్యోషాజమోదాజాజీభి స్సైంధవేనయుతం మతం । కఫోదరేప్రశస్తంచ సన్నిపాతోదరేష్వపి ॥ త్రికటు సైంధవయుతం యవక్షారయుతంహితం । క్షతమూర్ఛాలమూర్ఛాసు భ్రమదాహతృషాసుచ ॥ రక్తపిత్తేచ తక్రంతు నచ దేయంకదాచన । నవనీతయుతంతత్తు నిద్రాజాడ్యకరంగురు॥ నవనీతవినిర్ముక్తం లఘుపథ్యాకరంమతం । మథితంచత్రిదోషఘ్న ముష్ణంమునిభిరీరితం॥ ఉదశ్విత్కఫకృద్రుచ్యం త్రిదోషశమనంమతం । దండాహతంకాలశేయ తక్రాల్లఘుచసంస్కృతం ॥ మలినంహస్తమథితం బల్యంతృప్తికరంమతం । స్నిగ్ధంచసంగ్రహణ్యర్శ శ్రమాతీసారనాశకం । శ్వేతమంథంలఘుస్వాదు పీనసశ్వాసనాశకం ॥ అగ్నిదీప్తికరంకాస రక్తపిత్తవినాశకం । వాతపిత్తహరంఘోలం ఖాండవంచఫలైర్యుతం । గుణైస్తత్తత్ఫలసమం మునిభిఃపరికీర్తితం ॥

తా॥ మజ్జిగ వుదశ్విత్తు మథిత దండాహతా కాలశేయ కరమథిత శ్వేతమంథ ఘోర మలిన ఖాండవ యిటుల 10 విధంబులుగనుండు. అందు సాధారణమజ్జిగ స్వాదుగను గ్రాహకముగను పులుపుగను వగరుగను లఘువుగను వుష్ణముగను పాక కాలమునందు మధురముగను కారముగను చలిదిగను అవృష్యముగను మనోహరముగ నుండుటయేగాక అగ్నిదీప్తి బలము తృప్తి వికాసము రుచ్యము శరీరకృశత్వము వీటిని గలుగంజేయు. మరియు కామల మేహము మేదస్సు అర్శ పాండు సంగ్రహణి మల స్తంభము మూత్రస్తంభము అతిసారము అరుచి భగందరము వుదరము ప్లీహ గుల్మము వాపు కఫము కోష్ఠము కుష్ఠువు క్రిమి చెమట నేతిఅజీర్ణము వాయువు త్రిదోషము విషమజ్వరము శూల వీటిని నశింపంజేయు. మజ్జిగ మధురపాకము గలదిగనుండిన పిత్తమును నశింపంజేయుటయేగాక చలిది వుష్ణము యివి గలదిగనుండు. వగరుగనుండిన కఫనాశకముగనుండు. పులుపు లేక మధురముగనుండిన వాతమును నశింపంజేయు.

తియ్యనిమజ్జిగ కఫకరముగ నుండుటయేగాక వాతపిత్తమును నశింపంజేయు. మరియు పుల్లనిమజ్జిగ రక్తపిత్తము క్రిమి వీటిని గలుగంజేయు. మరియు పుల్లని మజ్జిగయందు సైంధవలవణముచేర్చి పుచ్చుకొనిన వాతమును నశింపంజేయు. తియ్యనిమజ్జిగ శర్కర మిళితముగ పుచ్చుకొనిన పిత్తమును నశింపంజేయు. మరియు సైంధవలవణము త్ర్యూషణము వీనితో యుక్తమగుమజ్జిగ కఫనాశకమైయుండు. మరియు పిప్పలిచూర్ణము సైంధవలవణము వీటితో యుక్తముగనుండు మజ్జిగ వాతోదరమునకును హితముగ నుండు. మరియు శర్కర మిరియాలు వీటితో యుక్తమగుమజ్జిగ పిత్తోదరమునకు హితముగనుండు. మరియు వ్యోషము వోమము జీలకఱ్ఱ సైంధవలవణము వీటితో యుక్తమగుమజ్జిగ కఫోదరమునకును సన్నిపాతోదరమునకు హితముగనుండు. మరియు త్రికటు సైంధవలవణము యవక్షారము వీటిచూర్ణమునుచేర్చిన మజ్జిగను గాయము దుర్బలము మూర్ఛ భ్రమ తాపము దప్పి రక్తపిత్తము యివిగలమనుజులకు నెప్పటికిని వ్వందగదు. వెన్నకలిసియున్నమజ్జిగ నిద్రా జడము అంగజాడ్యము వీటిని కలుగం జేయు. మరియు వెన్నతీసినమజ్జిగ లఘువుగను పథ్యకరముగనుండు. నీరువేయకనే చిలికిన గట్టిమజ్జిగ వృష్యముగను త్రిదోషనాశకముగనుండు. (ఉదశ్విత్తు అనగా) సమనీరు కలిసినమజ్జిగ కఫము రుచి వీటిని గలుగంజేయుటయేగాక త్రిదోషనాశకమైయుండు. మరయు దండాహత కాలశేయమనుమజ్జిగ పైనుదహరించిన వాటికన్న లఘువుగనుండు. మరియు (హస్తమథితమనుమజ్జిగ) బలముగను తృప్తిగను మనోహరముగ నుండుటయేగాక సంగ్రహణి అర్శ భ్రమ అతిసారము వీటిని నశింపంజేయు. మరియు శ్వేతము మంథము యివి లఘువుగను స్వాదుగనుండుటయేగాక పీనస శ్వాస దగ్గు రక్తపిత్తము వీటిని నశింపంజేయు. మరయు అగ్నిదీప్తిని గలుగంజేయు. ఘోలము వాతపిత్తనాశకమైయుండు. మరియు ఖాండవము పైనుదహరింపబడినవి యే యే గుణములు గలవిగనుండునో ఆయాగుణములతో తుల్యగుణములు గలదిగనుండు.

## ఆవుమజ్జిగ గుణము.

శ్లో॥ గోతక్రంచాగ్నిజనకం త్రిదోషార్శవినాశనం ॥

తా॥ ఆవుమజ్జిగ అగ్నిదీప్తిగనుండుటయేగాక త్రిదోషము అర్శ వీటిని నశింపంజేయు.

## ఎనపమజ్జిగ గుణము.

శ్లో॥ తక్రంమహిష్యాఃకఫకృత్ సాంద్రంశోఫకరంగురు ।
గుల్మాతిసారప్లీహార్శ ప్రమేహగ్రహణీహరం ।
పాండుంమేదంచవిషమ జ్వరంమూత్రరుజంహరేత్ ॥

తా॥ ఎనపమజ్జిగ గురువుగను సాంద్రముగనుండుటయేగాక కఫము శోఫ వీటిని గలుగంజేయు. మరియు గుల్మము అతిసారము ప్లీహ అర్శ ప్రమేహము సంగ్రహణి పాండురోగము మేద విషమజ్వరము మూత్రరోగము వీటిని నశింపజేయు.

## మేకమజ్జిగ గుణము.

శ్లో॥ అజాతక్రంలఘుస్నిగ్ధం దాహగుల్మార్శనాశనం ।
త్రిదోషశోథగ్రహణీ పాండురోగహరంపరం ॥

తా॥ మేకమజ్జిగ లఘువుగను మనోహరముగనుండుటయేగాక దాహము గుల్మము అర్శ త్రిదోషము వాపు సంగ్రహణి పాండురోగము వీటిని నశింపంజేయు.

## గొర్రెమజ్జిగ గుణము.

శ్లో॥ అవితక్రమపథ్యంస్యా దమ్లందుర్గంధకారకం ।
దీపనంకటుకంచోష్ణం లేఖనంలఘుపిత్తకృత్ ॥
రక్తదోషకరంచైవ కఫవాతవినాశకం ॥

తా॥ గొర్రెమజ్జిగ అపథ్యముగను పులుపుగను కారముగను వుష్ణముగను లేఖనముగను లఘువుగనుండుటయేగాక దుర్గంధము అగ్నిదీప్తి పిత్తము రక్తదోషము వీటిని గలుగంజేయు. మరియు కఫము వాయువు వీటిని నశింపంజేయు.

## ఏనుగమజ్జిగ గుణము.

శ్లో॥ హస్తిన్యాస్తుస్మృతంతక్ర మగ్నిమాంద్యకరంగురు ।
ఉష్ణచతువరంతేజో వర్ధకంకఫవాతహం ॥

తా॥ ఏనుగమజ్జిగ గురువుగను ఉష్ణముగను వగరుగనుండుటయేగాక అగ్నిమాంద్యము తేజోవృద్ధి వీటిని గలుగంజేయు. మరియు కఫము వాయువు వీటిని నశింపంజేయు.

## గుఱ్ఱపుమజ్జిగ గుణము.

శ్లో॥ అశ్వీతక్రతుతువరం కించిద్వాతకరంమతం ।
అగ్నిదీప్తికరంరుక్షం నేత్రంమూర్ఛాకఫాపహం ॥

తా॥ గుఱ్ఱపుమజ్జిగ వగరుగను కించిద్వాతలముగను చలిదిగనుండుటయేగాక నేత్రములకుహితముగనుండు. మరియు మూర్ఛ కఫము వీటిని నశింపంజేయు.

ఒంటెమజ్జిగ గుణము.

శ్లో॥ ఔష్ట్రింతక్రంతువిరసం గురుహృద్యంచదోషలం।
పీనసశ్వాసకాసేషు శస్తముక్తంమనీషిభిః॥

తా॥ ఒంటెమజ్జిగ విరసముగను గురువుగను మనోహరముగనుండుటయేగాక దోషకరముగనుండు. మరియు పీనస శ్వాస కాస వీటికి హితముగనుండు.

గాడిదెమజ్జిగ గుణము.

శ్లో॥ గర్దభ్యాస్తుస్మృతంతక్రం మధురందీపనంమతం।
రుక్షమమ్లంచఉష్ణంచ వాతనాశకరంపరం॥

తా॥ గాడిదెమజ్జిగ మధురముగను రూక్షముగను పులుపుగను ఉష్ణముగ నుండుటయేగాక అగ్నిదీప్తినిగలుగంజేయు. మరియు వాతనాశకరముగనుండు.

స్త్రీమజ్జిగ గుణము.

శ్లో॥ స్త్రీతక్రంగ్రాహకంచామ్లం చక్షుష్యంతర్పణంగురు।
పాకేచమధురంబల్యం త్రిదోషస్యచనాశకం॥

తా॥ స్త్రీమజ్జిగ యిమడతగ్గదిగను పులుపుగను వగరుగను పాకకాలమందు మధురముగనుండుటయేగాక నేత్రములకుహితము తృప్తి బలము వీటిని గలుగంజేయు. మరియు త్రిదోషనాశకమైయుండు.

తాళిసపత్రి గుణము.

శ్లో॥ తాళీసపత్రంమధురం తిక్తంచోష్ణంలఘుస్మృతం।
తీక్ష్ణంస్వర్యంచహృద్యంచ అగ్నిదీప్తికరంమతం॥
శ్వాసంకాసంకఫంవాతం క్షయగుల్మారుచీస్తథా।
రక్తదోషంవమించామ మగ్నిమాన్ద్యంచనాశయేత్॥
ముఖరోగంచపిత్తంచ నాశయేదితికీర్తితం॥

తా॥ తాళిసపత్రము మధురముగను చేదుగను ఉష్ణముగను లఘువుగను తీక్ష్ణముగను హృద్యముగనుండుటయేగాక స్వరమునకు హితము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు శ్వాస కాస కఫము వాయువు క్షయ గుల్మము అరుచి రక్తదోషము వమనము ఆమము అగ్నిమాంద్యము ముఖరోగము పిత్తము వీటిని నశింపంజేయు.

## గిలకచెట్టు గుణము.

శ్లో॥ ఘంటారవాతుకటుకా వాంతికృత్కఫపిత్తహృత్ ॥

తా॥ గిలకచెట్టు కారముగనుండుటయేగాక వాంతినిగలుగంజేయు. మరియు కఫము పిత్తము వీటిని నశింపంజేయు.

## తాటిచెట్టు గుణము.

శ్లో॥ తాలవృక్షస్తుమధుర శ్శీతలోమదకృద్గురుః । పుష్టికృచ్ఛుక్ర కఫకృ న్మేదకృద్బలకారకః॥ వృష్యశ్చసారకఃపిత్త దాహశోష విషభ్రమాన్ । విషకుష్ఠక్రిమీన్రక్త దోషవాతాంశ్చనాశయేత్ । ఆమమస్యఫలంప్రోక్తం స్నిగ్ధంస్వాదుగురుస్మృతం । మలావరోధకంబల్యం శీతలంధాతువర్ధకం । వృష్యంతృప్తికరం మాంస కఫోత్పత్తికరంస్మృతం । వాతంశ్వాసంరక్తంపిత్తం వ్రణందాహంక్షతంతథా । పిత్తంక్షయంరక్తదోషం నాశయేదితికీర్తితం ॥ పక్వంచాస్యఫలంప్రోక్తం మధురంమూత్రలం తథా । శుక్రతంద్రాపిత్తకఫా భిష్యందరక్తకారకం। అర్ధపక్వంతు ఫలబీజంచ మూత్రలంశీతలంస్మృతం । రసేపాకేచమధురం కఫకృద్వాతపిత్తహృత్ । తరుణాఫలమజ్జాతు కఫకృన్మదకారికా । లఘ్వీస్నిగ్ధాచమధురా సారకావాతపిత్తహా । తాలవృక్షస్యశీర్షస్థః పంజరోధాతువర్ధకః । వాతపిత్తహరశ్చైవ వస్తిశుద్ధికరస్స్మృతః । తోయంతుతాలజంస్నిగ్ధం వృష్యం గురుచమాదకం । తచ్ఛేదమ్లంపిత్తలంస్యా ద్వాతనాశకరం మతం । తన్మూలంతుభవేత్స్వాదు పాకేచరక్తపిత్తహం ॥

తా॥ తాటిచెట్టు మధురముగను శీతలముగను వృష్యముగను గురువుగను సారకముగనుండుటయేగాక మదము పుష్టి శుక్లము కఫము బలము మేద వీటిని గలుగంజేయు. మరియు పిత్తము దాహము శోష విభ్రమ విషము కుష్ఠువు క్రిమి రక్తదోషము వాయువు వీటిని నశింపంజేయు. దీనిలేతఫలము స్నిగ్ధముగను స్వాదుగను గురువుగను శీతలముగను వృష్యముగనుండుటయేగాక మలావరోధకము బలము ధాతువృద్ధి తృప్తి మాంసము కఫము వీటిని గలుగంజేయు. మరియు వాయువు శ్వాస రక్తపిత్తము వ్రణము దాహము క్షతము పిత్తము క్షయ రక్తదోషము వీటిని నశింపంజేయు.

దీనిపండినఫలము దుర్జరము మూత్రము శుక్రము మాంద్య పిత్తము కఫము నేత్రాభిష్యందము రక్తము వీటిని కలుగంజేయు. మరియు దీనికొబ్బెర రస పాకకాలముల యందు మధురముగనుండుటయేగాక మూత్రము శీతలము కఫము వీటిని గలుగంజేయు. మరియు వాతపిత్తములను సగా నశింపంజేయు. మరియు లేతకొబ్బెర లఘువుగను స్నిగ్ధముగను మధురముగను సారకముగనుండుటయేగాక కఫము మదము వీటిని గలుగంజేయు. మరియు వాతపిత్తనాశకమైయుండు. తాటిచెట్టుశిరస్సుయందుండు పంజరము ధాతువర్ధకముగనుండుటయేగాక వాతపిత్తములనునశింపంజేసి వస్తిశుద్ధిని సగా గలుగంజేయు. తాటికల్లు స్నిగ్ధముగను గురువుగను వృష్యముగనుండుటయేగాక మదమును గలుగంజేయు. మరియు పులిసినకల్లు పిత్తలముగ నుండుటయేగాక వాతనాశకమైయుండు. దీనిమూలము పాకకాలమందు స్వాదుగనుండుటయేగాక రక్తపిత్తనాశకమైయుండు.

## శ్రీతాళ గుణము.

శ్లో॥ శ్రీతాళశ్చాతిమధురః కఫకృద్వాతకోపనః ।
కించిచ్చతువరఃపిత్త నాశకఃపరికీర్తితః ॥

తా॥ శ్రీతాళము అతిమధురముగను యించుక వగరుగనుండుటయేగాక కఫము వాతము వీటిని గలుగంజేయు. మరియు పిత్తనాశకమైయుండు.

## ఈతచెట్టు గుణము.

శ్లో॥ హింతాలోమధురశ్చామ్లశ్శైత్యకృద్వాతకోపకృత్ ।
తృడ్దాహపిత్తశ్రమహృ మ్నవిభిస్సముదాహృతః ।

తా॥ ఈతచెట్టు మధురముగను పులుపుగను శైత్యముగను వాతలముగనుండు. మరియు తృష దాహము పిత్తము శ్రమ వీటిని నశింపంజేయు.

## చిత్రికూర గుణము.

శ్లో॥ మేఘనాదోమధుశ్శీతో రుచ్యశ్చాగ్నిప్రదీపనః ।
లఘుర్హాక్షో మూత్రలశ్చ పథ్యకృచ్చసరోమతః ।
విషంపిత్తంశ్రమందాహం రక్తదోషంమదంతథా ।
రక్తపిత్తంశీతపిత్తం త్రిదోషంచజ్వరంతథా ।
కఫంకాసంచాతిసారంనాశయేదితికీర్తితః ॥

తా॥ చిత్తికూర మధురముగను శీతలముగను లఘువుగను రూక్షముగను సారకముగనుండుటయేగాక రుచి అగ్నిదీప్తి మూత్రము పథ్యము వీటిని గలుగఁజేయు. మరియు విషము పిత్తము శ్రమ దాహము రక్తదోషము ఉన్మాదము రక్తపిత్తము శీతపిత్తము త్రిదోషము జ్వరము కఫము దగ్గు అతిసారము వీటిని నశింపఁజేయు.

## నీటిచిత్తికూర గుణము.

శ్లో॥ జలతండులకోరక్త పిత్తహాతిక్తకోలఘుః॥

తా॥ నీటిచిత్తికూర రక్తపిత్తమును నశింపఁజేయుటయేగాక చేదుగను లఘువుగనుండు.

## తామ్రవల్లి గుణము.

శ్లో॥ తామ్రవల్లీతుతువరా ముఖకంఠరుజాపహా।
కఫనాశకరీప్రోక్తా పూర్వాచార్యైస్తుధార్మికైః॥

తా॥ తామ్రవల్లి వగరుగనుండుటయేగాక ముఖరోగము కంఠరోగము కఫము వీటిని నశింపఁజేయు.

## తాంబూల గుణము.

శ్లో॥ కంకోలచంద్రకస్తూరీ క్రముకం దేవపుష్పకం । పక్వంతాంబూలిపర్ణాని యథాయోగ్యంసుధాయుతా ॥ జాతీఫలంఖాదిరశ్చ తాంబూలమితిభణ్యతే । కింవాపర్ణానిసుధయాక్రముక్యాఖాదిరేణచ । యుక్తానిజ్ఞేయంతాంబూలం తచ్చోష్ణం కటుకంమతం। తిక్తంచమధురంక్షారం తువరంరుచికారకం। కామోద్దీప్తికరంకాంతి కరంతద్వృష్యకంమతం । ధృతిమేధాబుద్ధికరం విశదంచాగ్నిదీపకం। ముఖశుద్ధికరంపిత్త జాగ్రతేఃకారణంపరం ఆలస్యక్రిమిశోకఘ్నం కఫవాతనివారణం । తాలుశోషంకంఠరోగం దంతరుగ్విద్రధీంస్తథా । పీనసంముఖదార్గంధ్య నాశనేకారణంపరం । క్రముకాధిక్యతాంబూలం కఫకారకమీరితం । చూర్ణాధిక్యేపిత్తకరం ఖాదిరేశుక్రనాశకం । తాంబూలంనిహితంనేత్ర రోగేచరక్తపిత్తకే। శోషే

విషేచమూర్ఛాయాం మదమోహేహ్యరోచకే । అజీర్ణేము
ఖపాకేచ లాలానేత్రస్రుతౌతథా । పాండ్వశ్మరీసంగ్రహణీదా
హశ్వాసక్షయేషుచ । రక్తదోషేపిత్తరుజి విశేషాత్తరుణ
జ్వరే । అతితాంబూలాచరణం దంతదౌర్బల్యకారకం । నేత్ర
రోగకరంచైవ ముఖనేత్రాంగకేషుచ । పీతతాకారకంప్రో
క్తం ముఖరుక్షీణతాకరం । తచ్చగర్భిణిబాలస్య ప్రశస్తంనై
వమీరితం । నిద్రోత్థితస్యభుక్తస్య స్నాతస్యవమితస్యచ ।
తాంబూలంనప్రశస్తంతు ముహూర్తోత్థ్వంతుతద్వరం ॥

తా॥ కంకోలము కర్పూరము కస్తూరి వక్కలు లవంగాలు జాజికాయ యథా యోగ్యముగ సున్నము కాచు తమలపాకులు యివిజేరిన తాంబూలమనబడు. లేక తమలపాకులు వక్కలు సున్నము కాచు యివిచేరిన తాంబూలమని వచించెదరు. ఇది వుష్ణముగను కారముగను కొంచెముచేదుగను మధురముగను వుప్పగను వగరుగనుండుటయేగాక రుచి కామోద్దీపకము కాంతి వృష్యము ధృతి మేధా బుద్ధి అగ్నిదీప్తి ముఖశుద్ధి పిత్తప్రకోపము వీటిని గలుగంజేయు. మరియు ఆసల్యము కృమి శోకము కఫవాతము తాలుశోష కంఠరోగము దంతరోగము విద్రధి పీనస ముఖదుర్గంధము వీటిని నశింపంజేయు. మరియు నీతాంబూలచర్వణమందు క్రముకాధిక్యమయ్యెనేని కఫమును సున్నమధికమయ్యెనేని పిత్తమునుగలుగంజేయు. మరియు కాచుఅధికమయ్యెనేని శుక్రమును నశింపంజేయు. మరియు నీతాంబూలము నేత్రరోగము రక్తపిత్తము శోష విషము మూర్ఛ మదము మోహము అరుచి అజీర్ణము ముఖపాకము లాలాస్రావము నేత్రస్రావము పాండు అశ్మరి సంగ్రహణి తాపము శ్వాస క్షయ రక్తదోషము పిత్తరోగము తరుణజ్వరము వీటియందుపయోగింపందగదు. మరియు నీతాంబూలము విశేషముగజేసిన దంతదౌర్బల్యము నేత్రరోగము ముఖము నేత్రములు దేహము వీటియందు పీతవర్ణము క్షీణత వీటినికలుగంజేయు. మరియు నీతాంబూలము గర్భిణీస్త్రీలు బాలురు వీర్లకు నివ్వంజనదు. మరియు నిద్రించిలేచినవాడు భోజనము జేసినవాడు స్నానముజేసినవాడు వాంతిని జేసికొనినవాడు వీరలు తత్క్షణమందు తాంబూలము జేయంజనదు. పిదప 2 ఘడియలు జనిన తదనంతరము జేయందగు.

## నెమ్మిచెట్టు గుణము.

శ్లో॥ తినిస్తువరశ్శ్లేష్మో గ్రాహకఃకఫవాతహా ।
రక్తాతిసారంకుష్ఠంచ మేహంమేదంవ్రణంతథా ।

రక్తదోషంచపిత్తంచ శ్వేతకుష్ఠంక్రిమీంస్తథా ।
దాహంచపాండురోగంచ నాశయేదితికీర్తితః ॥

తా॥ నెమ్మిచెట్టు వగరుగను వుష్ణముగను గ్రాహకముగ నుండుటయేగాక కఫము వాతము రక్తాతిసారము కుష్ఠువు మేహము మేద వ్రణము రక్తదోషము పిత్తము శ్వేతకుష్ఠువు క్రిమి దాహము పాండురోగము వీటిని నశింపజేయు.

వామింటచెట్టు గుణము.

శ్లో॥ కర్ణస్ఫోటాతుకటుకా చోష్ణాచాగ్నిప్రదీపనీ ।
వాతగుల్మోదరప్లీహా కర్ణవ్రణవిషాపహా ।
కఫపిత్తజ్వరానాహ కఫశూలవినాశినీ ।
స్వాతుపీతాబుధైర్జ్ఞేయా చాంజనేచప్రశస్తికా ॥

తా॥ వామింటచెట్టు కారముగను వుష్ణముగనుండుటయేగాక అగ్నిదీప్తి వాయువు గుల్మము వుదరము ప్లీహ కర్ణవ్రణము విషము కఫము పిత్తజ్వరము ఆనాహ వాయువు కఫము శూల వీటిని నశింపజేయు. మరియు నివి పీత వర్ణముగలదిగనుండిన అంజనాదులయందు ప్రశస్తముగనుండు.

తిలకవృక్ష గుణము.

శ్లో॥ తిలకోమధురస్నిగ్ధః పౌష్టిగోబలమేదకృత్ ।
హృద్యోలఘూరసేత్యుష్ణః పాకేచోషణకస్స్మృతః ।
రసాయనస్తీక్ష్ణరూక్షో దంతరుక్క్రిమికుష్ఠహా ।
వాతపిత్తకఫఘ్నశ్చ విషకండూవ్రణాపహః ।
రక్తరుక్దుర్గరుక్వస్తి రుజాంనాశకరస్స్మృతః ॥
తిలకఃక్షారమోకేన గుల్మశూలోదరాపహః ।
త్వగస్యతువరాచోష్ణా పుంస్త్వఘ్నీదంతదోషహా ।
రక్తదోషక్రిమివ్రణ శోఫామూశ్చవినాశినీ ।

తా॥ తిలకవృక్షము మధురముగను స్నిగ్ధముగను హృద్యముగను లఘువుగను రసకాలమందు అత్యుష్ణముగను పాకకాలమందు కారముగను రసాయనముగను తీక్ష్ణముగను రూక్షముగ నుండుటయేగాక పుష్టి బలము మేద వీటిని గలుగంజేయు. మరియు దంతరోగము క్రిమి కుష్ఠువు వాయువు పిత్తము కఫము విషము కండూ వ్రణము రక్తరోగము దుర్గరోగము వస్తిరోగము వీట్నిని నశింపజేయు. మరియు

తిలకక్షారయోగమువలన గుల్మము శూల వుదరము వీటిని నశింపంజేయు. దీనిపట్ట వగరుగను వుష్ణముగ నుండుటయేగాక పుంస్త్వము దంతరోగము రక్తదోషము క్రిమి వ్రణము వాపు వీటిని నశింపంజేయు.

## తిలపర్ణి గుణము.

శ్లో॥ తిలపర్ణీకటూష్ణాచలఘ్వీరుచ్యాచతిక్తకా ।
గ్రాహిణీసన్నిపాతఘ్నీ శోథకుష్ఠవిషాపహా ।
అన్ధ్యానాశకరీప్రోక్తా బీజంచోష్ణంకఫాపహం ।
అనాహగుల్మశూలఘ్నం వాతజ్వరవినాశనం ॥

తా॥ తిలపర్ణి కారముగను ఉష్ణముగను లఘువుగను రుచికరముగను చేదుగను గ్రాహకముగనుండుటయేగాక సన్నిపాతము వాపు కుష్ఠువు విషము అంధత్వము వీటిని పోగొట్టు. దీనిబీజములు వుష్ణముగనుండుటయేగాక కఫము అనాహవాతము గుల్మము శూల వాతజ్వరము వీటిని నశింపంజేయు.

## తులసి గుణము.

శ్లో॥ తులసీతిక్తకాచోష్ణా సురభిశ్శ్లేష్మణాగుణైః ।
రుచ్యావాతకఫాశోషం క్రిమిచ్ఛర్దింనివారయేత్ ॥

తా॥ తులసి చేదుగను ఉష్ణముగను పరిమళముగను రుచికరముగనుండుటయేగాక వాయువు కఫము వాపు క్రిమి వాంతి వీటిని నశింపంజేయు.

## కృష్ణశ్వేతతులసి గుణము.

శ్లో॥ శ్వేతాకృష్ణాచతులసీ కటూష్ణాచోష్ణాజగుః ।
దాహపిత్తకరీహృద్యా తువరాహ్యగ్నిదీపకా ॥
లఘ్వీవాతకఫశ్వాస కాసహిధ్మాక్రిమీన్జయేత్ ।
వాంతిదార్గంధ్యకుష్ఠాని పార్శ్వశూలవిషాపహా ॥
మూత్రకృఛ్రింరక్తదోషం భూతబాధాంచనాశయేత్ ।
శూలంజ్వరంచహిక్కాంచ నాశయేదితికీర్తితా ॥

తా॥ తెలుపు నలుపుగల తులసి కారముగను ఉష్ణముగను తీక్ష్ణముగను హృద్యముగను వగరుగను లఘువుగనుండుటయేగాక దాహము పిత్తము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు వాయువు కఫము శ్వాస కాస యెక్కిళ్లు క్రిమి వాంతి

దుర్గంధము కుష్ఠువు పార్శ్వశూల విషము మూత్రకృఛ్రము రక్తదోషము భూతబాధ శూల జ్వరము వీటిని శమింపంజేయు.

## అడవితులసి గుణము.

శ్లో॥ ఆరణ్యతులసీచోష్ణా కటుకాచసుగంధికా ।
వాతత్వగ్దోషవిసర్ప విషంచైవవినాశయేత్ ॥

తా॥ అడవితులసి ఉష్ణముగను కారముగను సుగంధముగనుండుటయేగాక వాయువు త్వగ్దోషము విసర్పము విషము వీటిని నశింపంజేయు.

## చిన్న అడవితులసి గుణము.

శ్లో॥ ఆరణ్యతులసీక్షుద్రా కట్వీచోష్ణాచతిక్తకా ।
రుచ్యాగ్నిదీపనీహృద్యా విదాహీలఘుపిత్తలా ॥
రూక్షాకండూవిషచ్ఛర్ది కుష్ఠజ్వరవినాశినీ ।
వాతంక్రిమీంకఫందద్రుం రక్తదోషంనాశయేత్ ॥
బీజంచాస్యాఃదాహశోష నాశకరంపరికీర్తితం ॥

తా॥ ఆరణ్యతులసి కారముగను ఉష్ణముగను చేదుగను మనోహరముగను లఘువుగను రూక్షముగనుండుటయేగాక రుచి అగ్నిదీప్తి విదాహము పిత్తము వీటిని గలుగంజేయు. మరియు కండు విషము వాంతి కుష్ఠువు జ్వరము వాయువు క్రిమి కఫము దద్రు రక్తదోషము వీటిని నశింపంజేయు. మరియు దీనివిత్తులు దాహము శోష వీటిని నశింపంజేయు.

## సుగంధతులసి గుణము.

శ్లో॥ సుగంధ్యారణ్యతులసీ కట్వీచోష్ణాసుగంధికా ।
పిశాచబాధావమిహృ న్మునిభిఃపరికీర్తితా ॥

తా॥ సుగంధముగల ఆరణ్యతులసి కారముగను ఉష్ణముగను సుగంధముగనుండుటయేగాక పిశాచబాధ వాంతి వీటిని నశింపంజేయు.

## తేజోవతి గుణము.

శ్లో॥ తేజోవతీకటూష్ణాచ తిక్తాచాగ్నిప్రదీపనీ ।
పాచకారుచిదాకంఠ్యా కఫవాతవినాశినీ ॥
కంఠశుద్ధికరీపిత్త కాసశ్వాసవిషాపహా ।
హిక్కాగ్నిమాంద్యమర్శాంసి ముఖరోగస్యనాశినీ ॥

తా॥ తేజోవతి కారముగను ఉష్ణముగను చేదుగనుండుటయేగాక అగ్నిదీప్తి పాచకము అరుచి కంఠమునకుహితము కంఠశుద్ధి వీటిని గలుగంజేయు. మరియు కఫము వాయువు పిత్తము దగ్గు వుబ్బసము యెక్కిళ్లు అగ్నిమాంద్యము అర్శ ముఖరోగము వీటిని పోగొట్టు.

## తేజోఫల గుణము.

శ్లో॥ తేజోఫలఃకటు స్తిక్త స్సుగంధశ్చాగ్నిదీపనః ।
కఫవాతారుచీర్హంతీ త్యేవంప్రాజ్ఞై ర్నిరూపితం ॥

తా॥ తేజోఫలము కారముగను చేదుగను సుగంధముగను అగ్నిదీపకముగనుండుటయేగాక కఫము వాయువు అరుచి వీటిని నశింపంజేయు.

## తైలవర్గము.

## తిలతైల గుణము.

శ్లో॥ తిలతైలంచమధురం వీర్యేచోష్ణంచపిత్తలం । కఫకృత్తిక్తకం కేశ్యం తువరంబలకాంతిదం ॥ తీక్ష్ణంవికాసివృష్యంచ గురు రూక్షంసుసూక్ష్మకం । స్పర్శేశీతంలేఖనంచ రక్తపిత్తకరం మతం ॥ మలమూత్ర స్తంభకరం త్వగ్గర్భాశయశోధకం ॥ మేధ్యంబుద్ధిప్రదంచాగ్ని దీపకంచసరంమతి ॥ వ్యవాయివర్ధకం ధాతోః రభ్యంగాచ్చక్షుషోహితం । అచక్షుష్యంభక్షణాత్తు విశదంపరికీర్తితం ॥ ఛిన్నభిన్నచ్యుతోత్పిష్ట మథితక్షత పిచ్చితే । భగ్నస్ఫుటితవిశ్లిష్ట విద్ధాభిహతదారితే । నిర్భగ్నా ప్లిన్యగ్నిదగ్ధే వ్యాఘ్రదంతక్షతేతథా । వస్తికర్మణిచాభ్యంగే నస్యేపానేతథాశ్రుతౌ ॥ నేతేసేకావగాహేషు ప్రశస్తంవాత నాశకం । భగమస్తకకర్ణానాం శూలఘ్నంవ్రణనాశకం ॥ మేహాన్నేత్రరుజంజంతూన్ పామాంకండూంచనాశయేత్ ॥

తా॥ నువ్వులనూనె మధురముగను చేదుగను వగరుగను గురువుగను రూక్షముగను లేఖనముగను తీక్ష్ణముగను సూక్ష్మముగనుండుటయేగాక పిత్తము కఫము కేశములకు హితము బలము కాంతి వికాసము శుక్రవృద్ధి స్పర్శమునకు శీతలము రక్తపిత్తము మలమూత్రముల స్తంభనము చర్మమునకుహితము గర్భాశయశోధనము బుద్ధి మేధ అగ్నిదీప్తి సారకము వ్యవాయి ధాతువృద్ధి అభ్యంగమువలన నేత్రములకు

హితము భక్షణేమువలన నేత్రములకు అహితము విశదము వీటిని గలుగంజేయు. మరియు ఛిన్నము భిన్నము విడుచుట పొంగుట మధితము క్షతము పిచ్చితము విరిగినది పగిలినది విడవబడ్డది పొడవపడినది అభిహతము దారితము విరిగినయెముక అగ్నిదగ్ధ వ్రణము పులికరచినవ్రణము వస్తికర్మ అభ్యంగము నస్యము పానము చెవులలో వేయుట నేత్రములకు సేచనముచేయుట అవగాహము వీటియందు ప్రశస్తమైయుండును. మరియు వాయువు యోనిశూల మస్తకశూల కర్ణశూల వ్రణము మేహము నేత్రరోగము క్రిమి గజ్జి తిమురు వీటిని నశింపంజేయు.

ఆవనూనె గుణము.

శ్లో॥ తైలంతుసార్షపంస్వర్యం దీపనంలేఖనంకటు । తిక్తంతీక్ష్ణంపిత్త లంచ వుష్ణంరక్తస్యదూషకం ॥ లఘువాతవికారఘ్నం క్రిమి కుష్ఠకఫాపహం । శిరోగ్రహంకర్ణశూలం కండూంమేదరుజం జయేత్ ॥ కర్ణమస్తకరోగఘ్న మర్శకోఠవ్రణాపహం । శ్విత్రఘ్నంచైవముద్దిష్టం వస్తికర్మణిశస్తకం ॥

తా॥ ఆవనూనె లేఖనముగను కారముగను చేదుగను తీక్ష్ణముగను వుష్ణము గను లఘువుగనుండుటయేగాక స్వరమునకుహితము అగ్నిదీప్తి పిత్తము వీటిని గలుగం జేయు. మరియు రక్తదూషకము వాతవికారము క్రిమి కుష్ఠువు కఫము శిరోగ్రహము కర్ణశూల దురద మేదోరోగము కర్ణరోగము మస్తకరోగము కోఠము వ్రణము శ్విత కుష్ఠువు వీటిని నశింపంజేయు. మరియు వస్తికర్మయందు ప్రశస్తమైయుండు.

తెలుపుయెరుపుగలఆవనూనె గుణము.

శ్లో॥ శ్వేతాయాశ్చైవరక్తాయా రాజికాయాస్తుతైలకం ।
కేశ్యంచతిక్తంకటుకం మూత్రకృఛ్రకరంమతం ॥
త్వగ్దోషంవాతదోషంచ వ్రాయంచైవవినాశయేత్ ।
గుణాస్త్వన్యేసమానాం తైలతుల్యాఇతీరితం ॥

తా॥ తెలుపు యెరుపుగల ఆవనూనె చేదుగను కారముగనుండుటయేగాక కేశ ములకు హితముగనుండు. మరియు మూత్రకృఛ్రము త్వగ్దోషము వ్రాయము వీటిని నశింపంజేయు. ఇతరగుణములు సామాన్యపు ఆవనూనెతో తుల్యములుగనుండు.

కుంకుమపువ్వుతైల గుణము.

శ్లో॥ కుసుంభతైలంబలదం క్షారంకటువిదాహకృత్ ।
అచక్షుష్యంగురుస్తీక్ష్ణ ముష్ణంవిట్స్తంభకారకం ॥

రక్తపిత్తకరంచామ్లం త్రిదోషాణాంచ కారకం ।
క్రిమివాతహరంప్రోక్తం పూర్వాచార్యైర్మహర్షిభిః ॥

తా॥ కుంకుమపువ్వుతైలము ఉష్ణముగను ఉప్పగను చేదుగను గురువుగను తీక్ష్ణముగను పులుపుగనుండుటయేగాక బలము విదాహము నేత్రములకు హితము మలస్తంభను రక్తపిత్తము త్రిదోషము వీటిని గలుగంజేయు. మరియు క్రిమి వాయువు వీటిని నశింపంజేయు.

అగశతైల గుణము.

శ్లో॥ మధురంచాతసీతైలం శ్లేష్మవన్మదగంధికం ।
వీర్యేచోష్ణంఘనంస్నిగ్ధం తువరంబలకారకం ॥
కఫకృత్పిత్తలంగ్రాహి కటుత్వగ్దోషనాశకం ।
అచక్షుష్యంగురుశ్చైవ నస్యేశ్రోత్రస్యపూరణే ।
పానేభ్యంగేచబస్తౌచ వాతవ్యాధౌప్రశస్తకం ॥

తా॥ అగశతైలము మధురముగను మధగంధముగలదిగను ఉష్ణవీర్యముగలదిగను ఘనముగను స్నిగ్ధముగను వగరుగను గ్రాహికముగను కారముగనుంకుటయే గాక కఫము పిత్తము బలము వీటిని గలుగంజేయు. మరియు త్వగ్దోషము అచక్షుష్యము వీటిని నశింపంజేయు. మరియు నస్యము చెవులయందుపోయుట ప్రాశనజేయుట అభ్యంగము బస్తీకర్మ వాతవ్యాధి వీటియందు ప్రశస్తమైయుండు.

ధాన్యాదికతైల గుణము.

శ్లో॥ గోధూమయావనాళాది ధాన్యతైలకఫాపహం ॥
నేత్ర్యంకుష్ఠంవాతపిత్తే కణ్డూంచైవవినాశయేత్ ॥

తా॥ గోధుమలు జొన్నలు వడ్లు యవలు మొదలగు ధాన్యములయొక్క తైలము నేత్రములకు హితముగనుండుటయేగాక కఫము కుష్ఠువు వాయువు పిత్తము దురద వీటిని నశింపంజేయు.

ఆముదపు గుణము.

శ్లో॥ ఏరండతైలంకటుకం తిక్తంశుక్రవివర్ధకం ।
అగ్నిదీప్తికరంస్వాదు గురుపిత్తప్రకోపనం ॥
రసాయనోత్తమంచోష్ణం స్రోతసాంశోధకంమతం ।
మధురంకఫకృద్వృష్యం త్వచ్యంశుద్ధికరంమతం ।

తా॥ గారతైలము స్నిగ్ధముగను శీతలముగను మధురముగ నుండుటయే గాక కాన్తి కఫము జలము చక్షుష్యము ధాతువృద్ధి కేశవృద్ధి వీటిని గలుగంజేయు. మరియు పిత్తనాశకముగనుండు.

## వేపనూనె గుణము.

శ్లో॥ నింబతైలంకించిదుష్ణం తిక్తంక్రిమికఫాపహం ।
కుష్ఠంవ్రణంవాతపిత్తం పిత్తంచార్శంజ్వరంతథా ॥
శోఫోదరంరక్తరుజం కఫపిత్తంజరాంజయేత్ ॥

తా॥ వేపనూనె కించిదుష్ణముగను చేదుగనుండుటయే గాక క్రిమి కఫము కుష్ఠువు వ్రణము వాతపిత్తము పిత్తము అర్శస్సు జ్వరము శోఫోదరము రక్తదోషము కఫపిత్తము వార్ధక్యము వీటిని నశింపజేయు.

## తాండ్రతైల గుణము.

శ్లో॥ అక్షతైలంస్వాదుశీతం వృష్యంకేశ్యంగురుస్మృతం ।
కాన్తిప్రదంకఫకరం వాతంపిత్తంచనాశయేత్ ॥

తా॥ తాండ్రతైలము స్వాదుగను శీతలముగను గురువుగ నుండుటయే గాక శుక్రవృద్ధి కేశములకు హితము కాన్తి కఫము వీటిని గలుగంజేయు. మరియు వాయువు పిత్తము వీటిని నశింపజేయు.

## మునగతైల గుణము.

శ్లో॥ శిగ్రుతైలంచకటుకం చోష్ణముక్తంచపిచ్ఛిలం ।
త్వగ్దోషంచవ్రణంవాతం కఫంకండూంచనాశయేత్ ।
శోథనాశకరంచైవ మునిభిఃపరికీర్తితం ॥

తా॥ మునగనూనె కారముగను వుష్ణముగను పిచ్ఛిలముగ నుండుటయే గాక త్వగ్దోషము వ్రణము వాయువు కఫము కండు వాపు వీటిని పోగొట్టు.

## జ్యోతిష్మతీతైల గుణము.

శ్లో॥ జ్యోతిష్మత్యాస్స్మృతంతైలం వామకంతిక్తకంమతం ।
అత్యుష్ణంసారకంతీక్ష్ణం పిత్తలంస్మృతిబుద్ధిదం ॥
మేధాకరంలేఖనంచ రసాయనకరంమతం ।
అగ్నిదీప్తికరంవాతం త్రిదోషంచకఫంజయేత్ ॥

తా॥ జ్యోతిష్మతీతైలము చేదుగను రసాయనముగను అత్యుష్ణముగను లేఖనముగను సారకముగను తీక్ష్ణముగను చిలుముగనుండుటయేగాక వాంతి స్మృతి బుద్ధి మేధ అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు వాతము త్రిదోషము వీటిని నశింపజేయు.

## కరక్కాయనూనె గుణము.

శ్లో॥ హరీతక్యాస్స్మృతంతైలం శీతలంతువరంమధు ।
కటుపథ్యంసర్వరోగ నానాత్వగ్దోషనాశకం ॥

తా॥ కరక్కాయనూనె శీతలముగను వగరుగను మధురముగను కారముగను పథ్యకరముగనుండుటయేగాక సర్వరోగములు అనేక చర్మదోషములు వీటిని నశింపజేయు.

## కోశామ్రతైల గుణము.

శ్లో॥ కోశామ్రతైలంతిక్తంస్యా దమ్లంబల్యంచమాధురం ।
పథ్యంరుచికరంచైవ పాచకంచసరంమతం ।
క్రిమికుష్ఠవ్రణానాంచ నాశకంపరికీర్తితం ॥

తా॥ కోశామ్రతైలము చేదుగను పులుపుగను సారకముగను పాచకముగను మధురముగ నుండుటయేగాక బలము రుచి వీటిని గలుగంజేసి పథ్యకారిగనుండు. మరియు క్రిమి కుష్ఠువు వ్రణము వీటిని నశింపజేయు.

## జీడితైల గుణము.

శ్లో॥ భల్లాతతైలంకటుకం స్వాదుచోష్ణంచపిత్తలం ।
తిక్తంతీక్ష్ణంచతువరం ఊర్ధ్వాధోమార్గశోధకం ।
త్రిదోషంచక్రిమీన్మేహం మేదంశుక్రంకఫంతథా ।
అర్శంవాతంచకుష్ఠంచ కండూంచైవవినాశయేత్ ।
గుణాస్తుంబరకస్యాపి తైలస్యైతేబుధైస్స్మృతాః ॥

తా॥ జీడితైలము కారముగను స్వాదుగను వుష్ణముగను పిత్తకరముగను చేదుగను తీక్ష్ణముగను వగరుగను ఊర్ధ్వాధోమార్గశోధకముగనుండు. మరియు త్రిదోషము క్రిమి మేహము మేద శుక్రము కఫము అర్శ వాయువు కుష్ఠువు దురద వీటిని నశింపంజేయు. తుంబురుతైలమందును యీగుణములు కలిగియుండు.

## తెగడవిత్తులతైల గుణము.

3శ్లో॥ త్రివృత్తైలంతుశీతంస్యా ద్వాతపిత్తకఫాపహం ॥

అర్శ గుల్మము క్షయ పుప్పసము ప్లీహ నేత్రరోగము నాభిశూల కఫము వాయువు కంఠరోగము త్రిదోషము ఉద్రు శూల వుదావర్తము పీనస వ్రణము వీటిని నశింపంజేయు.

### పాతముల్లంగి గుణము.

శ్లో॥ జీర్ణమూలంచోష్ణవీర్యం శోషదందాహపిత్తకృత్ ।
రక్తదోషకరంచైవ బుధిభిఃపరికీర్తితం ॥

తా॥ పాతముల్లంగి వుష్ణవీర్యము గలదిగనుండుటయేగాక శోష దాహము పిత్తము రక్తదోషము వీని నశింపంజేయు.

### పండినముల్లంగి గుణము.

శ్లో॥ పక్వమూలకటుకంచ చోష్ణమన్నకరంమతం ।
భక్షితేహదగ్నిసార్వం పిత్తదాహప్రకోపనం ।
భోజనోత్తరవేళాయాం భక్షితంబలదంహితం ।
వేసపారదుతంచార్శ సాలప్రాగ్రోగనాశకం ॥

తా॥ పండినముల్లంగి కారముగను వుష్ణముగను వుండుటయేగాక అగ్నిదీప్తిని గలుగంజేయు. ఇది భోజనాత్పూర్వము భక్షించిన బలము హితము వీనిని గలుగంజేయు. మరియు వసవారహితముగ భక్షించిన అర్శశూల ప్లీహరోగము వీటిని నివర్తింపంజేయు.

### ముల్లంగికాయ గుణము.

శ్లో॥ కించిదుష్ణామూలశింబీ కఫవాతవినాశినీ ॥

తా॥ ముల్లంగికాయలు కించిదుష్ణముగనుండుటయేగాక కఫము వాతము వీనిని నశింపంజేయు.

### ముల్లంగిపూల గుణము.

శ్లో॥ మూలపుష్పంకఫకరం పిత్తకృత్పరికీర్తితం ॥

తా॥ ముల్లంగిపూలు కఫము పిత్తము వీనిని గలుగంజేయు.

### మూత్రవర్గము.

శ్లో॥ మూత్రంసాధారణంప్రోక్తం స్వేదలేపనవస్తిషు ।
ప్రశస్తంసాల్లఘుమూష్ణంచ సూక్ష్మంతీక్ష్ణంచపిత్తలం ।
తిక్తంచకటుకంకించిత్ క్షారంచాగ్నిప్రదీపనం ।
శోధనంభేదసంహృద్యం పాచకంవాతనాశకం ।

## గాడిదె వెన్న గుణము.

శ్లో॥ గర్దభ్యానవనీతంతు బల్యంచతువరంలఘు ।
ఉష్ణంచదీపనంచైవ కఫంవాతంవినాశయేత్ ।
మూత్రరోగంనాశయతి త్యేవమాచార్యభాషితం ॥

తా॥ గాడిదెవెన్న బలకరముగను వగరుగను లఘువుగను ఉష్ణముగను దీపనముగ నుండుటయేగాక కఫము వాయువు మూత్రరోగము వీని నశింపఁజేయునని మునులు వచించిరి.

## ఒంటె వెన్న గుణము.

శ్లో॥ ఉష్ట్రీజంనవనీతంతుపాకే శీతంలఘుస్మృతం ।
అగ్నిదీప్తికరంచైవ వ్రణఘ్నంకృమినాశనం ।
వాతఘ్నంచకఫఘ్నంచ పూర్వైముక్తంచికిత్సకైః ॥

తా॥ ఒంటెవెన్న పాకకాలమందు శీతలముగను లఘువుగను అగ్నిదీపకముగ నుండుటయేగాక వ్రణము క్రిమి వాయువు కఫము వీని నివర్తింపఁజేయు.

## స్త్రీ వెన్న గుణము.

శ్లో॥ స్త్రీజన్యంనవనీతంతు పాకేలఘుగురుచప్రదం ।
చక్షుష్యందీపనంచైవ సర్వరోగవినాశకం ॥

తా॥ స్త్రీవెన్న పాకకాలమందు లఘువుగను గురువుగను నేత్రములకు హితకారకముగనుండు. మరియును దీపనము సంగ్రహరోగములు సర్వరోగములు వీని శమింపఁజేయు.

వస్తుగుణపాకము

ముగిసెను.

ఆంధ్రభూమి ముద్రణాలయము, వేపేరి, మదరాసు. 1936.

